https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 6

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం / సెప్టెంబర్ 28 / 2022

https://vijayamdaily.com




## పెండింగ్ పనులను

# పూర్తి చేయండి

- జాతీయ రహధారుల పనులను వేగవంతం చేయాలి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జిల్లాలో పరిశ్రమలను పెంచేందుకు ప్రయత్నం చేయాలి
- అన్ని పథకాల్లో లక్ష్యం మేరకు ప్రగతి సాధిస్తున్నట్లు
- దిశ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** ఖమ్మం జిల్లాలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని, జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయాలని, సమస్యలు లేకుండా చూసుకోవాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంటరీ పార్టీ నేత, ఖమ్మం ఎంపీ, దిశ కమిటీ చైర్మన్ నామా నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అధ్యక్షతన డిపిఆర్సీ భవన సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షక కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో ఎంపీ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా



జాతీయ రహదారులు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, పరిశ్రమలు, విద్యుత్, మునిసిపాలిటీలు, రైల్వే, స్వచ్ఛ భారత్, మైన్స్, గ్రామీణాభివృద్ధి, బీఎస్ఎన్ఎల్, వైద్యం, వ్యవసాయం, స్త్రీ-శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, హౌజింగ్, పోస్టాఫీసు, పౌరసరఫరాలు తదితర శాఖల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న రహదారుల విస్తరణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఖమ్మం-దేవరాంపల్లి, ఖమ్మం-సూర్యాపేట, ఖమ్మం-కోదాడ, నాగపూర్విజయవాడ రహదారుల విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఖమ్మం-సూర్యాపేట రహదారి విస్తరణ పనులు 93 శాతం పూర్తయినట్లు, అక్టోబర్ మొదటివారంలో రహదారిపై రాకపోకలకు అనుమతికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి రహదారిలో ప్రారంభం, అంతిమ ప్రదేశాల్లో సమస్యలు ఉన్నట్లు, ఆయా సమస్యలను వెంటనే

- మిగతా 2లో



## భావితరాలకు ఆదర్శనీయుడు

# కొండా లక్ష్మణ్ బాపూజీ

- తొలితరం ఉద్యమ నాయకుడు ఆయన
- ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం ఎగిసిపడింది
- ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోంది
- ఖమ్మంలోని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన బాపూజీ విగ్రహాన్ని అవిష్కరించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** తొలి తరం ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలచిన కొండా లక్ష్మణ బాపూజీ అని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా, తన జీవిత కాలం అంతా ప్రజల కోసమే పరితపించారని, వారి జీవితం భావి తరాలకు ఆదర్శనీయుడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆచార్యా కొండా లక్ష్మణ బాపూజీ 107వ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రం లకారం ట్యాంక్ బండ్ నందు ఏర్పాటు చేసిన లక్ష్మణ బాపూజీ విగ్రహాన్ని మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విగ్రహానికి మంత్రి పువ్వాడ, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపీ నామా నాగేశవరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మ రాజేశ్వరరావు గారి అధ్యక్షత

- మిగతా 2లో

## పచ్చబొట్టేసిన..

# చిన్నవాడా..

- గుండెపై రాహల్ గాంధీ, రేవంత్ రెడ్డి పచ్చబోట్టేయించుకున్న గిరిజన బిడ్డ
- మూడు రోజులుగా నొప్పితో భరించలేకపోయిన అని చెబుతున్న రమేష్



**కూసుమంచి,సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** అభిమానం ఉండాలి.. కానీ ఇలానా..? కన్నతల్లిదండ్రులను కూడా పట్టించుకుని ఈ రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ వీరాభిమాని మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోటోలను తన గుండెలపై పచ్చబొట్టు పొడిపించుకున్నాడు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో హర్యతండాలో సుమారు నాలుగు

- మిగతా 2లో

## అంబరాన్నంటుతున్న

# బతుకమ్మ సంబురాలు..

- పూదోటలైన ముంగిళ్లు పాటలతో హెూరెత్తిన వీధులు..
- డివిజన్లలో కొనసాగుతున్న వేడుకలు.. ఆడిపాడిన మహిళలు.
- 10, 12, 16, 55, 56వ డివిజన్లో పాల్గొన్న మంత్రి దంపతులు, కోడలు..



**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** బతుకమ్మ వేడుకలతో రాష్ట్ర వ్యాప్తంగా పూల పండుగ సంబరాల అంబరాన్ని అంటుతున్నాయి. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల కూడళ్ల ముంగిళ్లన్నీ పూలసంద్రాలయ్యాయి. వీధులన్నీ పాటలతో మార్మోగుతున్నయి. మహిళలు, యువతులు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మను పేర్చి కూడళ్లలో ఉంచి చిన్నాపెద్దా కలిసి పాటలతో హెూరెత్తింస్తున్నారు. చుట్టూ తిరుగుతూ కోలాటమాడుతూ నృత్యాలు చేస్తున్నారు. రామరామ రామ ఉయ్యాలో.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

- మిగతా 2లో

# పచ్చాబొట్టేసిన.. చిన్నవాడా..

(మొదటి పేజీ తరువాయి)

రోజుల సమయం తీసుకున్నప్పటికి ఒక్కోక్క పచ్చబోట్టుకు మూడున్నర గంటల వరకు సమయం పట్టినట్లు చెబుతున్నాడు. అయితే ఆ పచ్చబొట్టు వేసుకునే సమయంలో సూదులతో గుచ్చుతుంటే అబ్బో ఆ నొప్పే ఎలా ఉంటుందో చెప్పలేవు. ఆ నొప్పిని భరించిన రమేష్, తన అభిమానాన్ని నొప్పితోనే ఆ పచ్చబొట్టు వేయించుకున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ పోటోలను ఇతర వ్యక్తులు వాట్సఫ్ స్టెటస్లలో రమేష్ పెడుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ ను అభినందస్తున్నారు. ఇంతటి సహాసం చేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి దొరకడం అందరి అద్రుష్టం అని కొనియాడారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డిలను కలవాలని ఉందని, వారిని కలిస్తే నాజన్మ ధన్యం అవుతుందన్నారు.



## భావితరాలకు ఆదర్శనీయుడు
# కొండా లక్ష్మణ్ బాపూజీ

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాల కోసం, తెలంగాణ సాధన కోసం, తన జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించే గొప్ప నేత అని కొనియాడారు. ప్రజా నాయకుడిగా, ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడుగా పలు పార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేసారని, తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్పూర్తి, మలి దశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి వున్నదన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్ర ఉద్యానవన విశ్వ విద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవం కల్పించారని పేర్కొన్నారు. నేతన్నలైన పద్మశాలి కార్మికులను ఆదుకోవాలనే సంకల్పంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు శాశ్వత పరిష్కార దిశగా చేనేత జౌలిక శాఖ ద్వారా బతుకమ్మ చీరల పథకాన్ని నేతన్నలు ఇచ్చి రూ. 330 కోట్లతో వారిని ఆర్ధికపరిపుష్టిగా నిలిపారని అన్నారు. చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో అవార్డులను అందజేస్తూ, చేనేత కార్మికులైన పద్మశాలీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని అన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యరూపం ఇస్తున్నదని తెలిపారు. మలి దశ ఉద్యమానికి అప్పటి ఉద్యమ నేత, నేటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అండగా, తోడుగా నిలిచి జల దృశ్యం ను ఆవిష్కరించారని అన్నారు. తన ఇంటినే తెలంగాణ ఉద్యమ కార్యాలయంగా మార్చిన నాయకుడు కొండా లక్ష్మణ్ అని, అన్ని వర్గాల పక్షాన పోరాడిన గొప్ప నాయకులు అని అన్నారు. చేనేత ల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మహిళలకు బతుకమ్మ సందర్భంగా పంపిణీ చేస్తున్న చీరలను చేనేత లు తయారీ చేసినవే అని గుర్తు చేశారు. వారి చిరకాల స్వప్నం అయిన స్వరాష్ట్ర తెలంగాణ ను చూడకుండా వెళ్లిపోవడం బాధాకరమన్నారు. అలాంటి మహనీయుల విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం హర్షించదగిన విషయం అని అన్నారు. తెలంగాణ వైతాళికులు గౌరవించుకునే సంస్కృతిలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం ట్యాంక్ బండ్ నందు ప్రతిష్టించుకోడం వారికి మనం ఇచ్చే గౌరవం అన్నారు. వైతాళికులు, మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇక్కడికి వచ్చే చిన్న పిల్లలు, యువతకు ఆయా మహనీయుల ఔన్నత్యాన్ని తెలుసుకునే అవకాశం ఉందన్నారు.





# అంబరాన్నంటుతున్న బతుకమ్మ సంబురాలు..

(మొదటి పేజీ తరువాయి)

అంటూ సందడి చేశారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. పలువురు మహిళలు సర్కారు అందించిన చీరలను కట్టుకొని బతుకమ్మ ఆడారు.ఖమ్మం జిల్లా కేంద్రం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని ఆయా కార్పొరేటర్ ల అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ, వారి కోడలు పువ్వాడ అపర్ణ లు హాజరై స్థానిక మహిళలతో కలిసి ఆడి పాడారు.తొలుత 10, 12, 16, 55 %డ% 56వ డివిజన్ లలో పాల్గొన్నారు. స్థానిక మహిళలతో గౌరమ్మ ఆశీర్వాదం తీసుకుని చిన్నా పెద్దలలో కలిసి ఆడారు.. చుట్టూ తిరుగుతూ కోలాటమాడుతూ నృత్యం చేశారు. బతుకమ్మ వేడుకలతో ఊరూవాడా సందడిగా మారాయని, మహిళలు, యువతులు తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి కూడళ్లలో ఉంచి చిన్నాపెద్దా కలిసి ఆడిపాడటం, పూలను కొలవడం ఎక్కడ లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పూల పండుగగా బతుకమ్మ ను రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులు జరుపుకోవాలని ఆకాంక్షతో ఊరు, వాడా, చిన్నా పెద్దలతో కలిసి సంబరంగా జరుపుకునే అవకాశం కల్పించారని అన్నారు. మహిళలు సర్కారు అందజేసిన చీరలు ధరించి సంబురంగా బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా అన్ని డివిజన్లలో ఉత్తమ బతుకమ్మలను పేర్చిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులను పువ్వాడ కనుకానుగా అందజేశారు. అనంతరం బతుకమ్మలను మున్నేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు చావా మాధురి నారాయణరావు, చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, మోతారావు శ్రావణి సుధాకర్, మేడారపు వెంకటేశ్వర్లు, పైడిపల్లి రోహిణి సత్యనారాయణ తదితరులు అన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించాలని అన్నారు. ఎక్కడ అండర్ పాస్ లు అవసరముందో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే రోడ్ల విస్తరణకు ప్రతిపాదనల ఆమోదానికి చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ నేషనల్ హైవే పనుల క్షేత్ర పరిశీలనకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఏ ఏ పరిశ్రమల స్థాపనకు అవకాశాలు ఉన్నాయో మ్యాపింగ్ చేసి, అట్టి పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. రైల్వే శాఖచే చేపడుతున్న పనుల సమస్యలపై రైల్వే ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛ భారత్ క్రింద 2014 కు ముందే 100 శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసి, ఓడిఎఫ్ జిల్లాగా ప్రకటించుకున్నట్లు వారు తెలిపారు. ఇప్పుడు మిగిలిన వారు ఉంటే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 12 వేలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పీఎంఇజిపి క్రింద గత సంవత్సరం లక్ష్యానికి మించి లబ్ధిదారులకు పథకం అందించినట్లు, ఈ సంవత్సరం లక్ష్యాన్ని పూర్తి చేయనున్నట్లు వారు అన్నారు. మాతృ, శిశు మరణాల నియంత్రణకై చర్యలు చేపట్టాలన్నారు. వైద్య, ఆరోగ్యానికి సంబంధించి 9 ఇండికేటర్ల లక్ష్య సాధనలో జిల్లా, రాష్ట్రంలో 4వ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో మార్కెట్లలో 100 శాతం ఈ-నామ్ ద్వారా కొనుగోలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గత సంవత్సరం డిమాండ్ మేరకు 212 క్రొత్త పోస్టాఫీసులు వివిధ ప్రదేశాల్లో తెరచినట్లు, ఈ సంవత్సరం ఇప్పటికి 2 చోట్ల క్రొత్త పోస్టాఫీసులు ప్రారంభించినట్లు వారు అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథక ప్రమోషన్ కోసం ప్రతి గ్రామంలో ప్రచారం చేపట్టాలన్నారు. అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, వినూత్న మార్పులు తెస్తుందని, అన్ని విధాలుగా మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. కేంద్ర పథకాల విషయంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు 43 వరకు వివిధ శాఖల ద్వారా అమలవుతున్నాయన్నారు. అన్ని పథకాల్లో లక్ష్యం మేరకు ప్రగతి సాధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పథక లక్ష్య సాధనకు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో ఖమ్మంలో 7, మధిర, సత్తుపల్లి లలో ఒక్కో బస్తీ దవాఖానాలు మంజూరు అయినట్లు, వాటి ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, రహదారుల విస్తరణ పనులు ప్రజలకు మెరుగ్గా అందించాలన్నారు. ఖమ్మం-సత్తుపల్లి రహదారి ప్రమాదకరంగా ఉన్నట్లు, ఇట్టి రహదారిని 4 వరసల రహదారిగా మార్చాలన్నారు. ఖమ్మం-సూర్యాపేట రహదారిలో సాంకేతిక సమస్యలు ఉన్నట్లు వీటిని పరిష్కరించాలన్నారు. నామ



సూచికలు ప్రాపర్‌గా ఏర్పాటు చేయాలన్నారు. భూమి విలువ పెరుగుతున్నది కాబట్టి, ఆక్రమణ తొలగింపు యుద్ధప్రాతిపదికన చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఖమ్మం-తల్లాడ రహదారిపై ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని 4 వరసల రహదారిగా విస్తరించాలన్నారు. మునిసిపాలిటీల్లో 4 వరసల రహదారులు చేసి, సెంట్రల్ లైటింగ్ చేపట్టాలని అన్నారు. సమస్యల్ని ప్రజాపక్షంగా పరిష్కరించాలన్నారు. చెరువుల్లో పూడిక మట్టి రహదారుల విస్తరణలో ఉపయోగించేలా యోచన చేయాలన్నారు. మండల పరిషత్ సమావేశాల్లో ఎఇ లను పంపాలన్నారు.

సమావేశంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ, తనికెళ్ల-సిరిపురం రహదారిలో, పల్లిపాడు టర్నింగ్ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మునిసిపాలిటీ రోడ్డు కిరువైపుల డ్రయినేజీ సమస్య పరిష్కారించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ రహదారిలో ఏమాత్రం పురోగతి లేదని, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం..
ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి . యూట్యూబ్ చానెల్ ను ప్రారంభించిన
అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి
జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ బయోడేటాను hanumananjaiah@gmail.com పంపించగలరు.
VTV VijayamTV
విజయం టివి తెలుగు న్యూస్ చానెల్

# జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపజేయాలి..

## టీయూడబ్ల్యూజే విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి పువ్వాడ.

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** జర్నలిజం వృత్తినే దైవంలా భావించి అనేక ఏండ్లుగా కష్టాలకోర్చి జర్నలిజంలో కొనసాగుతూ, కుటుంబాలను పోషించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దళిత జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు పథకం వర్తింపజేసి దళిత జర్నలిస్టుల కుటుంబాల్లో వెలుగులు పంచాలని మంగళవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని టీయూడబ్ల్యూజే(టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాసరావు, వెన్నెబోయిన సాంబశివరావు, రామిశెట్టి విజేతల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అందుకు మంత్రి పువాడ అజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులతో తమరికి ఎంతోకాలంగా మంచి అనుబంధం ఉన్న విషయం జిల్లా ప్రజలకు తెలిసిందే. వృత్తిలో నెగ్గుకు రావడానికి యాజమాన్యాలు నిర్దేశించే టార్గెట్లును చేరుకోవడానికి జర్నలిస్టులు పడుతున్న కష్టాలు కూడా తమరికి తెలియని విషయం కాదు. జర్నలిస్టులను తమ కుటుంబ సభ్యులుగా భావించే మీరు అనేక సందర్భాల్లో జర్నలిస్టుల ఇబ్బందులు గురించి ప్రస్తావించడం మాకు ఒక ధైర్యాన్ని కలిగించే అంశం అన్నారు. ఈ క్రమంలోనే దళిత కుటుంబాలనుండి వచ్చి జర్నలిస్టులుగా పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులు అనుభవిస్తూ వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టులకు వృత్తిలో యాజమాన్యం పెట్టే బాధలు అనుభవిస్తూ వృత్తిని వదులుకోలేక బయటికి చెప్పుకోలేక మానసిక ఆవేదన చెందుతున్న దళిత జర్నలిస్టులకు తమరు ప్రభుత్వం తరపున అండగా ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే ఇటీవల యావత్ దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలుచేయని విధంగా దళితులకు ఆర్థికంగా చేయూతనిచ్చేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక పథకం దళితబంధును దళిత జర్నలిస్టులకు వర్తింపజేసి నిత్యం తమరిని



అంటిపెట్టుకుని జీవిస్తున్న దళిత జర్నలిస్టుల కుటుంబాల్లో వెలుగులు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు రమణ, గుద్దేటి రమేష్ బాబు, ప్రశాంత్ రెడ్డి, రాధారపు రాజు, రజినీకాంత్, అమరవరపు కోటేశ్వరావు, టీఎస్ చక్రవర్తి, కెవి, కొరకొప్పుల రాంబాబు, వేర్పుల నాగేశ్వరరావు, మందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు ఇవ్వాలి– మంత్రి పువ్వాడకు టి. యు డబ్ల్యూ. జె (ఐజేయు) వినతి.**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని దళిత జర్నలిస్టులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకమును మొదటి విడతలోనే అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా కమిటీ మంగళవారం నాడు ఖమ్మంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దళిత జర్నలిస్టులు అందరికి



తొలివిడతలోనే ఈ పథకం ఫలాలను అందించాలని ప్రత్యేకంగా విన్నవించడం జరిగింది. అంతకుముందు టి యు డబ్ల్యూ జె (ఐజేయు) సారధ్యంలో ఏర్పాటుచేసిన దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్క్లబ్ లో జరిగిన సమావేశంలో దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు పథకాన్ని మొదటి దశలోనే అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (ఐజె యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రామనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు ,టియుడబ్ల్యు జె (ఐ.జె.యు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు మైస పాపారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, దళిత బంధు సాధన కమిటీ కన్వీనర్ కనకం సైదులు, కో కన్వీనర్ చెరుకుపల్లి శ్రీనివాస్,తో పాటు టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా నాయకులు యెగి నాటి మాధవరావు, గోపాల్ రావు కే శ్రీనివాస్, నామ పురుషోత్తం, మేడి రమేష్ , భాస్కర్, ఖమ్మం టీవీ శ్రీనివాస్, కొమిరే నాగేశ్వరరావు, టెన్ టీవీ రాంబాబు, సుధాకర్ ,విజయ్, ఏబీఎన్ సైదులు మనం శ్రీనివాస్, మందుల ఉపేందర్ సునీల్, వెంకటరమణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్, ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం, కొణిజర్ల, మధిర, చింతకాని, బోనకల్, ముదిగొండ, ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్దంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# కురుమ యాదవులు డిసిసిబి రుణాలు సద్వినియోగం చేసుకోండి

- డిసిసిబి చైర్మన్ కూరాకులనాగభూషణం

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** పి.యం.ఇ.జి.పి. క్రింద గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులు, పరిశ్రమ లు పెట్టాలనుకునే వారికి, సబ్సిడీతో కూడిన రుణాలు డిసిసిబి ద్వారా ఇస్తున్నామని కురుమ యాదవులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ పేర్కొన్నారు. పెద్దతండా లో వంశి క్రిష్ణ ఫంక్షన్ హాలు లో గొర్రెల పెంపకం దారులు సంఘం,డోల్ దెబ్బ ఆధ్వర్యంలో జరిగిన రుణాలపై అవగాహన సదస్సు




కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆసంఘం రాష్ట్ర నేత జాయ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఇస్తున్న గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని,దళారులు ప్రమేయం లేకుండా పథకం రీ డిజైన్ చేసి నగదుబది చేయాలని, ప్రమాదం లో మరణించిన వారికి వృత్తి తొ నిమిత్తం లేకుండా 6లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రాజకీయంగా అభివృద్ధి కావడానికి అనుకూలంగా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పెంపకందారుల పై దాడులు, దొంగతనాలు నివారించేందుకు రక్షణ చట్టం చేసి వలసగొర్రెలకాపరులకు దొంగలను ఉండి రక్షణకోసం లైసెన్సుడు తుపాకులు ఇవ్వాలని, సీజనల్ వ్యాదుల నివారించేందుకు మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈసదస్సులో సంఘం జిల్లా అధ్యక్షుడు బారిమల్సూర్, కార్యదర్శి మేకలనాగేశ్వరరావు,మండల పశువైద్యాధికారి డాక్టర్ హరీష్ లు ప్రసంగించారు.

అనంతరం గొర్రెల పెంపకం దారులు సంఘం డోల్ దెబ్బ ఖమ్మం రూరల్ మండలకమిటీని 23మందితో ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులుగా బరిగెల రామ్మూర్తి, సలహాదారుగా మార్తి వీరాస్వామి, అధ్యక్షుడు గా మాదరబోయిన శ్రీనివాస్, కార్యదర్శి వల్లాల శివరాజు, ఉపాధ్యక్షుడు వేల్పుల లింగయ్య,గూడెమల్లయ్య,తద్దె ఆగమయ్య,సహాయకార్యదర్శిగా దేశబోయిన లింగయ్య,మేడబోయిన గోవర్ధన్, కోశాధికారి పల్లెబోయిన వెంకటేశ్వర్లు,బొబ్బాల వెంకటప్పయ్య కమిటీ సభ్యులు దొడ్డా వెంకటప్పయ్య,దుర్గం మల్లయ్య,ఆవుల వలరాజు, కోఆర్డినేటర్ గజ్జిసత్యనారాయణతో పాటు మరికొందరిని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈసభస్సులో యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు ముంతల గంగరాజు, సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బట్టు శరాబంది,యాదవ్ హక్కుల పోరాటసమితిజాతియకార్యదర్శి పెరుగువెంకటరమణయాదవ్, అధ్యక్షుడు పునుకుల కోటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదంపై పోరాడమే భగత్ సింగ్ ఇచ్చే నిజమైన నివాళి

- డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్
- భగత్ సింగ్ భారతరత్న ఇవ్వాలి
- డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్...

**ఖమ్మం, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** మతోన్మాదంపై పోరాటం



చేయడమే భగత్ సింగ్ కు ఇచ్చే నిజమైన నివాళి అని, భగత్ సింగ్కు భారతరత్న అవార్డు ఇవ్వాలని, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ( డివైఎఫ్ఐ ) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దల ప్రభాకర్,షేక్ బషీరుద్దీన్ లు అన్నారు. స్థానిక వన్ టౌన్ యుటిఎఫ్ భవనంలో డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 115వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్. బషీరుద్దీన్, ప్రముఖ వైద్యులు సుబ్బారావు పూలమాలలు వేసి అలంకరించారు. అనంతరం డివైఎఫ్ఐ వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్ లు ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నేను నాస్తికుని ఎలా అయ్యాను అనే పుస్తకంలో మతోన్మాదం పై తన వైఖరిని స్పష్టంగా చెప్పారని, నాడు బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు యువతను దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, భగత్ సింగ్ కు నిజమైన నివాళి ఇవ్వడం అంటే మతోన్మాదంపై పోరాటం చేయడమేనని, నేటి యువత భగత్ సింగ్ వారసత్వాన్ని పొనికి పుచ్చుకొని పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్, మద్దాల ప్రభాకర్లు మాట్లాడుతూ భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు, వన్ టౌన్ కార్యదర్శి కూరపాటి శ్రీను, డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు జి. నరేష్,జిల్లా నాయకులు నవీన్, పవన్, వన్ వన్ టౌన్ నాయకులు సాయి, చిన్న, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# హట్యతండాకు సర్వీస్ రోడ్డు ఇవ్వాలని రాస్తారోకో

- దిశ మీటింగ్‌లో నేషనల్ హైవే వారికి, ఎంపీకి వినతి చేసిన ఎంపీపీ

**కూసుమంచి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** మల్లయిాగూడెం గ్రామపంచాయతీ హట్యతండాకు చెందిన గిరిజన ప్రజలు నేషనల్ హైవే పై రాస్తారోకో నిర్వహించారు. కూసుమంచి మండలంలోని హట్యతండా నుంచి హైవే సర్వీస్ రోడ్డు కి దారి ఇవ్వకపోవడంతో పది గ్రామాలకు



చెందిన ప్రజలందరు పది కిలోమీటర్ల దూరం చుట్టు తిరిగి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే రోడ్డు మార్గంలో రాజు తండా, ఒంటి గుడిసె తండా, తుమ్మలతండా, గొరిలిపాడు తండా, చాంప్ల తండా, గ్రామాల ప్రజలు ప్రయాణించాల్సి ఉంటుందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని, నడుచుకుంటూ వెళ్లే పాలేరు గ్రామం ఇప్పుడు పది కిలోమీటర్ల దూరం వెళ్తేనే పాలేరు వచ్చే పరిస్థితి అయ్యిందని అన్నారు.

గతంలో అనేక సార్లు అధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఎలాంటి దారి లేకపోవడం వల్ల తండాకు అత్యవసరం అంబులెన్స్ కూడా రాని పరిస్థితి ఉందని, రైతులు పండించిన వరి ధాన్యం, పాలేరు ఐకెపి కి తరలించాలంటే కూడా జుజ్జాలరావు పేట నుంచి తిరిగి రావాల్సి వస్తుందని, అలా తిరిగి రావాలంటే 10 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందన్నారు. ఈ లింకు రోడ్డు ఇస్తే తండవాసులు ఐకెపి కి వెళ్లాలంటే మూడు కిలోమీటర్ల వెళ్ళిపోవచ్చని, 108 వాహనాలు కూడా త్వరగా చేరుకుంటాయని



అన్నారు. ఆర్ అండ్ బీ అధికారులు, నేషనల్ హైవే అధికారులు గమనించి రైతులకు మేలు చేయాలని కోరారు. . ఆర్ అండ్ బి శాఖ అధికారులు గమనించి ఫీల్డ్ ని చూడవలసిందిగా కోరారు.

**దిశ మీటింగ్ లో ప్రశ్నించిన ఎంపీపీ**

ఖమ్మంలో మంగళవారం డీపీఆర్ఎస్ మీటింగ్ హాల్ లో నేషనల్ హైవేపై దిశ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎంపీపీ చర్చ జరుగుతుండగా ఎంపీపీ మాట్లాడుతూ నేషనల్ హైవే విషయంలో అధికారులు కూసుమంచి మండలంలో చాలా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మల్లాయిగూడెం నుంచి హార్యతండా వెళ్లే రోడ్డుకు సర్వీస్ రోడ్డు ఇవ్వాలని అనేక దఫాలుగా మొత్తుకున్న ఎవరి పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగు చ చర్యలు తీసుకోవాలని నామా నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు.



# నామకి న్యాయవాదుల రక్షణ చట్టం కొరకై వినిత పత్రం

**ఖమ్మంలీగల్, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు ఆధ్వర్యంలో న్యాయవాదుల పైన భౌతిక దాడులు అధికమవడంతో న్యాయవాదులలో భయ ఆదోళనలు పెరగడంతో న్యాయవాదులకు రక్షణ చట్టం అవసరమని పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదింప జేయాటానికి తమ వంతు కృషి చేయాలని పార్లమెంట్ సభ్యుడు . తెరాస పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ నామా నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా 41.సి ఆర్. పి సి , స్టేషన్ బెయిల్ ను రద్దు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. వీటికి నామా సానుకూలంగా స్పందించి , తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వి.వీరెందర్ , తులసి వెంకటేశ్వర్లు , యాకుబ్ , వీరన్న , మువ్వానాగేశ్వరావు , జి.వి. లక్ష్మీ నారాయణ , ఇమ్మడి లక్ష్మీ నారాయణ , ఆనంద్ , కనకదుర్గ , కళ్యాణి , సింగం జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ

**ఏన్కూరు, సెప్టెంబర్ 27(విజయం న్యూస్):** మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య క్రాంతి బాలాజీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ మేరకు గ్రామంలోని మహిళలు అందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప



సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, వార్డు సభ్యులు బంగారు వెంకటేశ్వరరావు, గుగులోతు అరుణ, భూక్య సైది, సుర కళావతి, మాజీ ఎంపిటిసి పేలప్రోలు వరశంకర్ ప్రసాద్, గ్రామ పెద్దలు గోరంట్ల రమణయ్య, మానుకొండ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించిన ఏసీపీ వెంకటేష్

**కల్లూరు మండలం సెప్టెంబర్ 27(విజయం న్యూస్):** కల్లూరు మండలం హనుమతండా పంచాయ తీ పరిధిలోని లక్ష్మాతండా వద్ద గ్రామ సర్పంచ్ మోహన్



నాయక్ ఆధ్వర్యంలో నూతన చెక్ పోస్టును ఏసీపి వెంకటేష్ ప్రారంభించడం జరిగింది..ఏసీపి వెంకటేష్ మాట్లాడుతూ!!ఈ తనిఖీ కేంద్రం మాదక ద్రవ్యాలు,పశు వులు తదితర అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా శాశ్విత నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి రూరల్ సీఐ హనూక్, నూతన ఎస్సై బి.కొండలరావు, బదిలీ అయిన ఎస్సై కే. వెంకటేష్,పోలీస్ సిబంది పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన గురుకులం జోనల్ స్థాయి క్రీడలు

**వర్షంతో చిత్తడిగా మారిన గ్రౌండ్ ను సుంద రంగా ముస్తాబు చేసి ఘనంగా ముగిసేలా చేసిన..ప్రిన్సిపాల్ శ్రీలత పనితనం**

**ముగింపు దశలో మీడియా మిత్రులకు కొంత అవమానం**

**కల్లూరు పట్టణం సెప్టెంబర్ 27(విజయం న్యూస్):** కల్లూరులోని గురుకుల కళాశాలలో మూడు రోజులు పాటు జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా జోనల్ స్థాయి క్రీడలు మంగళవారంతో ముగి శాయి.గెలుపొందిన వారికి జ్ఞాపికలను ఎమ్మె ల్యే వెంకటవీరయ్య చేతుల మీదుగా అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ!!క్రీడలు ఉల్లాసానికి,ఉత్సాహానికి,ఐక్యతకు, ఆరోగ్యానికి ఎంతో తోడ్పాటుని ఇస్తాయని అన్నారు తెలంగాణ రాష్ట్రం గురుకుల విద్యా ర్థుల కోసం ఎన్నో విధాలుగా వారి ప్రతిభను వెలిగి తీస్తూ ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఎంతో సహకరిస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతీయ సమన్వయ అధికారి కె.ప్రత్యూష,కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణపు శ్రీలత,100 మంది ఉపాధ్యాయ సిబ్బంది,పీడీలు,18 రకాల ఉపాధ్యాయ సిబ్బంది, ప్రిన్సిపల్



లు పాల్గొని ఉత్సాహాన్ని నింపే సాంస్కృతిక కార్యక్రమాలు చేసి విద్యార్థుల్లో ఉత్తే జాన్ని నింపారు.విజేతలైన వారికి జ్ఞాపికలను అతిధుల ద్వారా పంపిణీ చేశారు.మధ్యలో మీడియా ఫోటోలు తీస్తుండ గా ఒక పిడి మీడియాపై దురుసుగా ప్రవర్తించ డంతో వార్తలను కవర్ చేసే మీడియా మిత్రు లు గంటసేపు బహిష్కరించారు. అనంతరం క్షమాపణ చెప్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు, జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్,పసుమర్తి చంద్రరావు, ఏఎంసీ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు క్రీడాకారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

## - ఎంపీపీ బోడ మంగీలాల్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు ఆ మహనీయుని జీవితం రేపటి తరానికి ఆదర్శం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళి అర్పించిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గర్వించే గొప్పనేత అని కొనియాడారు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాని పూలమాలవేసి నివాళులర్పించారు



ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఆయన చేసిన కృషిని, నిస్వార్థ సేవలను స్మరించుకున్నారు అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశారన్నారు తెలంగాణ కోసం పోరాటం చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నదని తెలిపారు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభు త్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాణోత్ జయరాం నాయక్,ఎపిఓ నర్సింహారావు, కార్యాలయ సిబ్బందులు పాల్గొన్నారు

# మంత్రి పువ్వాడ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన మున్సిపల్ ఆటో కార్మికులు

- **పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి పువ్వాడ..**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నందు పని చేసున్న స్వచ్ఛ భారత్ ఆటో డ్రైవర్స్ %ఌ%



ట్రాక్టర్స్ డ్రైవర్స్ కార్మికులు కార్మిక విభాగం నాయకులు బర్రి వినయ్ కుమార్ అధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో తెరాస టీఆర్ఎస్ కెవి లో 65 మంది చేరారు. సోమవారం ఖమ్మం జిల్లా తెరాస పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన వారిలో జావేద్, తిరుమల రెడ్డి, గౌస్, కందుల అశోక్, పాషా, మహేష్, రవి బాబు, గణేష్, ప్రకాష్, ఎలీషా, సైదులు, గోపి, జింకల విజయ్, ఖాజా, బి రామకృష్ణా తో పాటు 60 మంది చేరారు. వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు.
అధ్యక్షులు బుర్రి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గణేష్ జ్యోతి, ఉపాధ్యక్షుడు మెట్టు కిరణ్, కరుణాకర్, ట్రెజరర్ దారా రాము, రాస్ సహాయ కార్యదర్శులు దాసరి లక్ష్మీ నారాయణ, బండారు రామకృష్ణ, ప్రచార కార్యదర్శులు గుమ్మడి రమేష్, గుత్తికొండ నాగరాజు, ఫణి కుమార్, జి.నాగేశ్వర రావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు %శ్రీ%, సోషల్ మీడియా కన్వీనర్ మల్లెపాక ప్రసాద్ తో పాటు పలువురికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, టీఆర్ఎస్ కెవి నాయకులు తదితరులు ఉన్నారు.

# కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం "తిమ్మిడి హనుమంతరావు"

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో మంగళవారం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు



మాట్లాడుతూ కుల వ్యవస్థ భారతదేశంలో నాగరికత విస్తరిస్తున్న కాలంలో సామాజిక శక్తులకు వృత్తి విభజనగా అవసరం అయిందని శ్రమ విభజన వృత్తుల విభజన, కుల విభజన, రూపాంతరం చెందిందని దేశంలో లక్ష పైగా కులాలు ఉప కులాలు ఉన్నాయని సిపి ఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు అన్నారు
ఈ రోజు జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బచ్చోడు ఎస్సీ కాలనీలో జరిగిన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా దళితులపై దాడులను హత్యాకాండ వ్యతిరేకంగా జరిగిన సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బచ్చోడు గ్రామ కార్యదర్శి వెన్న బోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది కుల వ్యవస్థ భారతదేశంలో ఉన్నదని కుల వ్యవస్థ ఉండటమే కాదు ఈ పేరుతో వివక్ష, అంటరానితనం, అణచివేత, అత్యాచారాలు, హత్యాకాండ సమాజంలో విస్తృతంగా కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు జ్యోతిరావు పూలే భారతదేశం లో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా కృషి చేశారని అంటరానితనం వారికి చదువు నేర్పడానికి, ఆత్మగౌరవం కల్పించడానికి కృషి చేశారని భార్య సావిత్రిబాయికి చదువు నేర్పి విద్యాలయాలు నడిపే విధంగా కృషి చేశాడని ఎన్ని అవమానాలు ఎదురైనా ఈ కృషిని కొనసాగించి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలకు కారణమయ్యారు వీరి కృషికి కొనసాగింపుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘసంస్కరణల కోసం పోరాడారని కుల నిర్మూలన కు రిజర్వేషన్లపై పోరాడారని వివరించారు భారత రాజ్యాంగంలో దళిత వర్గాలకు హక్కు కోసం కృషి చేశారని కుల నిర్మూలనకు చైతన్యానికి కృషి చేయాలని పూలే సత్యశోధకు సమానం చేసిన కృషిని కొనసాగించాలని కుల సమస్యను పునాది ఉపరితల సమస్యగా గుర్తించి దీని నిర్మూలనకై వర్గ పోరాటాలలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరినారు
ఈ కార్యక్రమంలో గొర్రెపాటి శ్రీను, గొర్రెపాటి రవి, గొర్రెపాటి రామచంద్రు, ఈర్ల మల్చూరు, జిల్లా ఉపేందర్, గొర్రెపాడు బిక్షం. దార మల్ల నరసయ్య, గొర్రెపాటి ఉపేందర్, మాజీ వార్డ్ మెంబర్ నందిపాటి నీలమ్మ, అనసూర్య, బుచ్చమ్మ, వీరస్వామి, గొర్రెపాటి వెంకన్న, గురువయ్య, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆడవారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

- **బతుకమ్మ పండుగ కులమతాలకు అతీతంగా జరుపుకుంటన్నారు**
- **ఆడబిడ్డలపై చిన్నచూపు అనే భావన తప్పు**
- **బతుకమ్మ సంబరాల్లో హాజరైన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 27(విజయంన్యూస్):** ఆడవారు అన్ని రంగాల్లో మగవారి కంటే ఎక్కువగా రాణిస్తున్నారని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్య, ఆరోగ్య శాఖచే ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాల్లో కలెక్టర్ పాల్గొన్నారు.



ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులను శాలువతో సత్కరించి, మిఠాయిలు అందజేశారు. సాధారణ ప్రసవం, తల్లి పాల విశిష్టత పై అవగాహన పాట, చిన్న నాటిక రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ కుల, మతాలకతీతంగా రాష్ట్ర ప్రజలందరూ జరుపుకొనే పండుగ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పండుగలకు ప్రోత్సాహం ఇస్తుందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మకు చీరెల పంపిణీ, ప్రతీ గ్రామంలో బతుకమ్మ ఘాట్ల ఏర్పాటుచేస్తుందని అన్నారు. ఆడపిల్లలపై చిన్న చూపు ఉండేదని, అది మనసులో ఉండిపోయిందని అన్నారు. ఈ భావన ఎంత తప్పో ప్రపంచానికి ఇప్పుడు తెలిసొచ్చిందని ఆయన అన్నారు. అమ్మాయిలు ప్రతి రంగంలో రాణిస్తున్నట్లు, శాస్త్ర, సాంకేతిక, సైనిక, రోదసీ రంగాల్లో ఆడవారు ఉన్నారన్నారు. క్రీడల్లో మగవారికంటే ఆడవారే ఎక్కువగా ఉన్నారన్నారు. ఖమ్మం జిల్లాలో పెళ్లి పిల్లల కోసం చూస్తున్న 5 వేలకు పైగా జంటలు ఉన్నట్లు,

పిల్లల కోసం లక్షలు పెట్టి పలు వైద్యాలు చేయించుకునే వారున్నట్లు ఆయన అన్నారు. అమ్మాయి మహాలక్ష్మీ అని, మనమందరం కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు.అంతకుముందు కలెక్టర్ ప్రధాన ఆసుపత్రిలోని ప్రసూతి వార్డుల్లో ఆడపిల్ల పుట్టిన తల్లులకు శాలువాలతో సత్కరించి, మిఠాయిలు అందించారు. కేసీఆర్ కిట్ ను తల్లులకు అందజేశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రి సిబ్బంది డబ్బులు అడుగుతున్నట్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఆర్ఎంఓకు విచారణ చేసి, సమగ్ర నివేదిక సమర్పిం చవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. డబ్బులు తీసుకున్న సిబ్బందిని విధుల నుండి టర్మినేట్ చేయాలని ఆయన అన్నారు. ఆసుపత్రికి పేదవారే వైద్యం కోసం వస్తారని, వారిని ఇబ్బంది పెడితే సహించేది లేదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ప్రసూతి విభాగం డా.కృప ఉషశ్రీ, ఆర్ఎంఓ, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో
# ముందుకు సాగాలి

- **బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27 (విజయం న్యూస్):** బడుగు,బలహీన వర్గాల కోసం,తెలంగాణ సాధన కోసం తన జీవితాంతం పోరాడిన,తెలంగాణ గర్వించే గొప్ప నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని బీఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుడిగా,ప్రజాస్వామిక వాదిగా,పీడిత ప్రజల పక్షపాతిగా,నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూనే పలువురు ఉద్యమకారులకు న్యాయవాదిగా సేవలందించారని,



బహుజన నేతగా కార్మికులను సంఘటితం చేశారని కొనియాడారు.తొలిదశ తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఈ ప్రాంత గౌరవాన్ని కాపాడిన ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ వీణ,సాయి,కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు బాపనపల్లి కళ్యాణ్,మాలోత్ వీరు నాయక్,వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఘననివాళి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం తిండిపోలు గ్రామంలో మంగళవారం జ్యోతిబాపూలే స్ఫూర్తితో కుల దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలి PDSU పాలేరు డివిజన్ కార్యదర్శి మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో సమాజంలో వేళ్ళునుకున్న కులదురహం కారానికి వ్యతిరేకంగా పోరాడాలని పాలేరుడివిజన్ కార్యదర్శి మాజీ రాకేష్ అన్నారు. జ్యోతిబాపూలే 149 వ, సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ సందర్భంగా పిండిప్రోలు జూనియర్ కాలేజీలో విద్యార్థులతో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ కేవలం భారతదేశం లోనే ఉందన్నారు.75 సం: రాల అధికార మార్పిడి తర్వాత కూడా దేశంలో కుల అణిచివేత అంటరానితనం కుల హత్యలు జరగడం సిగ్గుచేటు అన్నారు కులం అనే రక్కసి మనుషుల మధ్య వైషమ్యాలను సృష్టిస్తూ వివక్ష, అంటరానితనం, అత్యాకాండ, అత్యాచారాలకు గురి చేస్తుందన్నారు మతం పేరుతో మనిషిని మనిషే చంపుతున్న దౌర్భాగ్యపరిస్థితి ప్రస్తుత సమాజం నెలకొంది అన్నారు కుల వ్యవస్థ క్రీస్తుపూర్వం 3,500 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో PDSU శంకర్, లెనిన్, ఏక స్వామి,గోపి? గౌతమ్, నరేష్, నాని,తదితరులు పాల్గొన్నారు




## తెరాస పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్
# బాపూజీ జయంతి వేడుకలు

**ఏన్కూరు, సెప్టెంబర్ 27(విజయం న్యూస్):** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని తెరాస పార్టీ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు లవుడియా రాములు నాయక్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యోద్యమం, క్విట్ ఇండియా, తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ఏకైక వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో రైతు బంధు కన్వీనర్ మేడ ధర్మారావు, ఉపాధ్యక్షుడు పూర్ణకంటీ మైసారావు, వాసిరెడ్డి నాగేశ్వరావు, గిద్దగిరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ, భూక్యా బాలాజీ నాయక్, ఉపసర్పంచ్ పఠాన్ మాజిద్ ఖాన్, అంజి, ఇటికల రాజు, భూక్యా రామా, సీతారాములు, సాయి, సుధాకర్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# కిషన్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

**మణుగూరు సెప్టెంబర్ 27 (విజయం న్యూస్):** మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పూల మార్కెట్ సెంటర్ నందు కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని తెలిపిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మలు దహనం చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ .. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవకాశాలు లేవనే ప్రకటనపై తీవ్రంగా స్పందించారు. ఏకారణాల చేత కేంద్రమంత్రి ఆ ప్రకటన చేశారు తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు, బయ్యారంలో పరిశ్రమ ఏర్పాటు ఎవరి దయ దాక్షిణ్యాల వల్ల ఏర్పడేది కాదని అనేక పోరాటాల ఫలితంగా విభజన చట్టంలో రాజ్యాంగం గా హక్కు అని అన్నారు. కేంద్రమంత్రి ప్రకటన వెనుక తెలంగాణ అభివృద్ధి కాకూడదనే దురుద్దేశంతో ఉండదని విమర్శించారు అన్నారు ,రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చేపడుతున్న సంస్కరణలు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ మినహా మరొక రాజకీయ పార్టీ మన కలిగే స్థితిలో లేదని అన్నారు.

ఈ పరిస్థితుల్లో అధికారదాహంతో తపిస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. నష్టాల్లో ఉన్న అనేక పరిశ్రమలకు 72 వేల కోట్ల రూపాయల రాయితీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు హక్కు ను ఎలా కాదంటుందా అని ప్రశ్నించారు.

రాష్ట్ర విభజన చట్టంలో అత్యంత ప్రాముఖ్యత అంశం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అని తెలిపారు,అన్ని వనరులు ఉన్న బయ్యారంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కు చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.




పరిశ్రమ ఏర్పాటు జరిగితే ఇక్కడి ప్రజలకు ఉపాధి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నరసింహారావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి నవీన్, కుర్రి నాగేశ్వరరావు తాత రమణ, బాబ్జాని,మేకల రవి, జావిద్ పాషా, అడపా వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి

**వైరా సెప్టెంబర్ 27 (విజయం న్యూస్):** స్వాతంత్ర సమరయోధుడు, నిజం వ్యతిరేక, తెలంగాణ తొలి మలి దశ ఉద్యమ నాయకులలో ప్రముఖుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి సందర్భంగా వారికీ ఘనంగా నివాళిలార్పించిన వైరా శాసనసభ్యులు లావుడియా రాములునాయక్ క్యాంప్ ఆఫీస్ నందు ప్రజాస్వామ్యవాది స్వతంత్ర



సమరయోధుడు బారత స్వాతంత్ర ఉద్యమం నిరంకుశ నిజం విమోచన ఉద్యమం1969 తెలంగాణ తొలి మలి దశ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారుడు రాజకీయవేత్త స్వర్గీయ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్బంగా వైరా క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి వైరా శాసనసభ్యులు లావుడియా రాములునాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించటం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వతంత్రం కోసం నిజం నిరంకుశత్యానికి వ్యతిరేకంగా పోరాడరని తెలంగాణ తొలి మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిరాణి వారి సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వైరా పట్టణ మరియు రూరల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దార్న రాజశేఖర్ ,బాణాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ఎంపీపీ వేల్పులు పావని జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు జిల్లా నాయకులు పసుపులేటి మోహన్రావు గుమ్మా రోశయ్య కోసూరి శ్రీనివాసరావు, సుడా డైరెక్టర్ బండారి కృష్ణ,చాపల సొసైటీ అధ్యక్షులు ఎస్కే రహీం వైర పట్టణ నాయకులు మోటపోతుల సురేష్, కోదండరామ దేవాలయ చైర్మన్ పోలా శ్రీనివాసరావు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీభ ,పద్మశాలి కమిటీ సభ్యులు దేవేందర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూపల్లి ప్రదీప్ కుమార్ జ్ఞాపకార్థం వైరాలో మెగా రక్తదాన శిబిరం

**వైరా సెప్టెంబర్ 27 (విజయం న్యూస్):** ఈరోజు వైరా పట్టణంలో కమ్మవారి కల్యాణ మండపం నందు వైరా ఎమ్మెల్యే చిన్న అల్లుడు జూపల్లి ప్రదీప్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం తెలిసినదే ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య వేమూరి అజయ్ ప్రకాష్ యాదవ్ గారు వీరు ముగ్గురు ప్రదీప్ మీద



ప్రేమతో వారికున్నటువంటి అనుబంధంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని తలసేమి వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సకాలంలో రక్తం అందించే ఉద్దేశంతో ఈరోజు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ యొక్క శిబిరాన్ని మన ప్రియతమ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ప్రారంభించడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం ,వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ,జడ్పిటిసి నంబూరి కనకదుర్గ ,పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు దార్న రాజశేఖర్, బాణాలు వెంకటేశ్వరరావు ,జిల్లా నాయకులు పసుపులేటి మోహన్రావు ,లైన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ,కోసూరు శ్రీనివాసరావు, బండారు కృష్ణ ,పట్టణ నాయకులు మోటపోతుల సురేష్, చాపల సొసైటీ అధ్యక్షులు ఎస్కే రహీం ,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మిట్టపల్లి నాగేశ్వరరావు ,కోలా శ్రీనివాసరావు ,దేవాలయ చైర్మన్ యనగంటి కృష్ణ , రక్తదానం చేయడానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన వంటి యువకులు తదితరులు పాల్గొన్నారు.